నాలుగు లేన్ల రోడ్డుతో గణపురానికి కొత్త శోభ

ఎమ్మెల్యే జీఎస్ఆర్

నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

గణపురం/ భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 6 : నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణంతో గణపురానికి కొత్త శోభ రానుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రూ.18 కోట్లతో మండలకేంద్రంలోని అంగడి నుంచి కొత్తపల్లి వరకు ఫోర్‌లైన్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్, భూపాలపల్లి పట్టణంలోని కృష్ణకాలనీలో నల్ల పోచమ్మ గుడి, సుభాష్‌కాలనీలోని పోచమ్మ గుడి, రామాలయంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోర్ లైన్ నిర్మాణంతో రవాణా వ్యవస్థ పెరిగి గణపురం వ్యాపార అడ్డాగా మారుతుందని, రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ నెల 8న భూపాలపల్లిలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల కార్యక్రమాలకు మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు వస్తున్నట్లు తెలిపారు. ఆలయాల అభివృద్ధి పనులకు రూ.30 లక్షలు మంజూరు చేశామని, వెంటనే పనులను ప్రారంభించాలని తెలిపారు. అనంతరం ఇటీవల మరణించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెరుమాండ్ల కుమారస్వామి దశదిన కర్మలో ఎమ్మెల్యే పాల్గొని ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ డీఈ మహ్మద్ గౌస్, ఏఈ నవీన్‌రెడ్డి, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీవో భాస్కర్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్, కో ఆప్షన్ సభ్యులు చోటేమియా, పీఏసీఎస్ చైర్మన్ కుమార్‌యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడవుల రక్షణకు చర్యలు చేపట్టాలి : సీసీఎఫ్ ప్రభాకర్

మాట్లాడుతున్న సీసీఎఫ్ ప్రభాకర్

వెంకటాపురం(నూగూరు), డిసెంబర్ 6 : అడవుల రక్షణకు అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కాళేశ్వరం సీసీఎఫ్ ప్రభాకర్ అన్నారు. మండలకేంద్రంలోని ఫారెస్టు గెస్ట్‌హౌస్‌లో ములుగు జిల్లా డీఎఫ్‌వో రాహుల్‌కిషన్ జాదవ్‌తో కలిసి ఆయన డివిజన్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వెంకటాపురం డి విజన్ పరిధిలోని అటవీ ప్రాంతం లో మంటలు అంటుకొని ప్రతి యేడు చాలా మేరకు అడవికి, వన్యప్రాణులకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. మంటలు అంటుకోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ విషయమై గ్రామాల్లో ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమం లో వాజేడు, వెంకటాపురం ఎఫ్‌ఏసీ ఎ ఫ్‌ఆర్వో చంద్రమౌళి, దూలపురం ఎఫ్‌ఆర్వో బాలకృష్ణ, డివిజన్ స్టాఫ్ పాల్గొన్నారు.

దసలి పట్టు గూళ్ల లెక్కింపు షురూ..

- ఈ ఏడాది తగ్గిన దిగుబడి
- గిట్టుబాటు ధర పెంచాలని రైతుల వినతి

పట్టు గూళ్ల లెక్కింపును పరిశీలిస్తున్న సమ్మయ్య

మహదేవపూర్, డిసెంబర్ 6 : మండలకేంద్రంలోని సెరికల్చర్ కార్యాలయ ఆవరణలో దసలి పట్టు గూళ్ల లెక్కింపు పక్రియ శుక్రవారం మొదలైంది. మండల సెరికల్చర్ అధికారి సమ్మయ్య లెక్కింపును పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. మండలంలోని సమీప అటవీ క్షేత్రంలో 750 మంది దసలి పట్టు రైతులు సుమారు 600 ఎకరాల్లో పంటను సాగు చేశారన్నారు. గతేడాది 16 లక్షల పట్టు గూళ్ల దిగుబడి రాగా, ఈసారి సుమారు 14 లక్షల వరకు మాత్రమే వచ్చే అవకాశం ఉందని సెరిల్చర్ అధికారి వెల్లడించారు. జనవరిలో ఈ పట్టు గూళ్ల ను బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. అకాల వర్షాలు, వాతావరణంలో మార్పులతో పంట దిగుబడి స్వల్పంగా తగ్గిందని తెలిపారు. గతేడాది ఒక్కో పట్టు గూడుకు రూ.4.90 చెల్లించారని, ఈ యేడాది ధర పెంచి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

యోగాసనాలు వేసిన విద్యార్థులు

యోగాసనంలో గురువు, విద్యార్థులు

ములుగురూరల్, డిసెంబర్ 6 : ములుగు మండలంలోని బండారుపల్లి టీజీఆర్ఎస్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం ఉదయం యోగాసనాలు వేశారు. పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా గురుకులంలో యోగా వేడుకలను నిర్వహించారు. యోగా గురువు యోగాసనాలు వేయించి యోగాతో ఆరోగ్య పరంగా ఉపయోగపడే అంశాలను వివరించారు.

గొంతునొక్కే ప్రయత్నమే అరెస్టులు

- ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పోలీసుల తీరు
- గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ పోరిక గోవిందర్‌నాయక్
- ములుగు, మంగపేటలో బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

వెంకటాపూర్ : మాట్లాడుతున్న గోవిందర్‌నాయక్

ములుగు రూరల్ : ములుగు పీఎస్ వద్ద ఎస్సైతో బీఆర్ఎస్ నాయకులు

ములుగురూరల్/ వెంకటాపూర్/ మంగపేట, డిసెంబర్ 6 : ప్రతిపక్ష పార్టీ నాయకుల గొంతు నొక్కే ప్రయత్నంలో భాగంగానే కాంగ్రెస్ అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నదని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ పోరిక గోవిందర్‌నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు సానికొమ్ము ఆదిరెడ్డి, ముడుతనపల్లి మోహన్, కొమురారెడ్డిలను పోలీసులు అరెస్టు చేశారు. అలాగే మంగపేటలో అరెస్టు చేసిన నాయకుల నుంచి పోలీసులు సొంత పూచికత్తు పత్రం రాయించుకొని స్టేషన్ నుంచి పంపించారు. అరెస్టయిన వారిలో సోషల్ మీడియా ఇన్‌చార్జిలు శ్రీహరి, సాంబయ్య ఉన్నారు. అనంతరం ములుగు, వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట, మంగపేట మండలాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ వేర్వేరుగా మాట్లాడారు. పోలీసులు ఎలాంటి కారణాలు చెప్పకుండా మాజీ మంత్రి హరీశ్‌రావును అక్రమంగా అరెస్టు చేసి నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తిప్పడంతో పాటు నాయకులపై పోలీసులు అవలంబిస్తున్న తీరు ప్రజాస్వామ్య పద్ధతికి విరుద్ధంగా ఉందన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, ఇతర నాయకులను గచ్చిబౌలి స్టేషన్‌లో నిర్బంధించిన తీరు సరికాదని, ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లే ఫిర్యాదుదారుడిపైనే కేసులు పట్టడం, స్టేషన్‌లో ఉన్న వారిని కలిసేందుకు వెళితే అక్రమంగా నిర్బంధిస్తున్నారన్నారు. రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడటం మంచి పద్ధతి కాదన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ఇందిరమ్మ ప్రజా పాలన కాదని, ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అన్నారు. ఆయా సమావేశాల్లో లక్ష్మీదేవిపేట గ్రామ అధ్యక్షుడు రమేశ్, మాజీ సర్పంచ్ కుమారస్వామి, మేడారం

మంగపేట స్టేషన్‌లో సొంత పూచీకత్తు పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ రమేశ్, అంతటి రాము ములుగు నాయకులు దుర్గం రమణయ్య, పోరిక విజయ్‌రామ్‌నాయక్, కోగిల మహేశ్, గొర్రె సమ్మయ్య, బైకాని సాగర్, మాదం సాగర్, బోసాబోయిన రమేశ్, మంగపేట మండల అధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

హోంగార్డుల పనితీరు ప్రశంసనీయం

ఆర్మ్డ్ రిజర్వ్ అదనపు ఎస్పీ శ్రీనివాస్

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 6 : పోలీసు శాఖలో హోంగార్డుల పనితీరు ప్రశంసనీయమని ఆర్మ్డ్ రిజర్వు అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అర్మ్డ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో వేడుకలు నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ హోంగార్డులు అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నగేశ్, రత్నం, ఆర్ ఎస్సై సురేందర్‌రెడ్డి, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, జిల్లాలోని హోంగార్డులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వాజేడు, డిసెంబర్ 6 : సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి కొమురం మహేందర్ సూచించారు. ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా ఆదేశాలమేరకు మండలకేంద్రంలోని వెంకటాపురం ట్రైబల్‌వెల్ఫేర్ బాలికల వసతిగృహాన్ని శుక్రవారం వైద్యబృందం సందర్శించింది. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని మందులు అందజేశారు. హెల్త్ సూపర్ వైజర్ కోటి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ చిన్నవెంకటేశ్వర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

యాసంగిలో అక్రమ సాగు చేస్తే చర్యలు తప్పవు

గోవిందరావుపేట, డిసెంబర్ 6 : రానున్న యాసంగిలో రైతులు మోటర్ల ద్వారా అక్రమంగా సాగు చేయడానికి ప్రయత్నిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని నీటి పారుదల శాఖ ఈఈ నారాయణ అన్నారు. యాసంగి తైబందీ ఖరారుపై మండలకేంద్రంలోని రైతు వేదిక భవనంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నిర్ణయం మేరకు రొటేషన్ ప్రకారం శ్రీరామ్‌పతి, నర్సింహుల కాల్వల కింద 4150 ఎకరాలకు సాగు నీరు అందించేందుకు తీర్మానం చేశారు. డీఈ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, ఏఈలు క్రాంతికుమార్, ఉపేందర్‌రెడ్డి, అర్షద్, దీపక్ ఉన్నారు.

10న తైబందీపై సమావేశం

వెంకటాపూర్, డిసెంబర్ 6 : ఈ నెల 10వ తేదీన రామప్ప సరస్సు తైబందీ సమావేశాన్ని తహసీల్దార్ అధ్యక్షతన పాలంపేట రైతు వేదిక భవనంలో నిర్వహించనున్నట్లు ఇరిగేషన్ డీఈ రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామప్ప సరస్సు కింద ఉన్న ఆయకట్టు రైతులు ఈ సమావేశానికి హాజరై అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు.

హత్యాయత్నం కేసులో ఇద్దరి రిమాండ్

మహదేవపూర్,డిసెంబర్ 6 : హత్యాయత్నం కేసులో పోలీసులు శుక్రవారం ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. భూ తగాదాలతో మండలకేంద్రానికి చెందిన సుంకె మహేశ్‌పై అతని మేనమామ తుంగల రాజయ్య, కొడుకు విజయ్‌తో కలిసి గురువారం రాత్రి గొడ్డలితో దాడి చేసి గాయపర్చిన విషయం తెలిసిందే. మహేశ్ తల్లి ఈశ్వరి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

- కాలిపోయిన డబ్బు, బంగారం
- రూ.15 లక్షల వరకు ఆస్తినష్టం

అగ్ని ప్రమాదంలో కాలిపోయిన నగదు

టేకుమట్ల, డిసెంబర్ 6 : షార్ట్ సర్క్యూట్ తో మండలంలోని రామకృష్ణాపూర్(వి) గ్రామంలోని ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగింది. బాధిత కుటుంబం, పోలీసుల కథనం ప్రకారం.. రామకృష్ణాపూర్(వి) గ్రామానికి చెందిన ఎడ్ల పోశాలు ఉదయం మేకలను మందలో వదిలేందుకు వెళ్లగా, అతడి భార్య, కూతురు, కొడుకు, కోడలు ఇంటి బయట ఉన్నారు. పోశాలు కుమారు రమణకుమార్ ద్విచక్ర వాహనం కీ కోసం ఇంట్లోకి వెళ్లిన సమయంలో ఫ్రిడ్జి వద్ద షార్ట్ సర్క్యూట్ అయి ఇల్లంతా మంటలు వ్యాపించాయి. గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఫైర్ ఇంజిన్, పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఫైర్ ఇంజిన్ వచ్చే సరికే ఇంట్లోని వస్తువులు కాలిపోయాయి. ఈ ప్రమాదంలో బీరువాలోని రూ.2 లక్షలు, 12 తులాల బంగారం, ఐదు క్వింటాళ్ల బియ్యం, దుస్తులు కలిపి రూ.15 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. బాధితుడు పోషాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దరాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్‌తో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కాగా, తక్షణ సాయం కింద తహసీల్దార్ విజయలక్ష్మి బియ్యం అందించారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన డీడబ్ల్యూవో

చిట్యాల, డిసెంబర్ 6 : మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య శుక్రవారం తనిఖీ చేశారు. చిన్నారుల హాజరు, ఎత్తు, బరువు నమోదు రికార్డులను పరిశీలించారు. అనంతరం చిన్నారులతో కలిసి ఆహారం తిన్నారు. ఆహ్లాదాకార వాతావరణంలో ప్రాథమిక విద్య అందించాలని అంగన్‌వాడీ టీచర్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను ఉదయం 9 గంటలకల్లా తెరిచి సాయంత్రం నాలుగు గంటల వరకు గర్భిణులు, బాలింతలు, పిల్లలకు సేవలందించాలన్నారు. కేంద్రానికి సప్లయ్ చేసిన పాలు, గుడ్లు, పప్పు, బాలమృతం నాణ్యతను పరిశీలించిన తర్వాతే బయోమెట్రిక్ వేసి సప్లయర్ నుంచి తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ ఆహార పదార్థాలను పరిశీలించి పాడైనవి ఉంటే పడేయాలన్నారు.

డేట్ దాటినవి ఉంటే పారవేసి పోషకాహార నిల్వలను భద్రపరచుకోవాలన్నారు. ఆరోగ్య లక్ష్మి పథకంలో భాగంగా వండిన పోషకాహారం కేంద్రంలోనే అందించాలన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల న మోదు ప్రకారం హాజరు ఉండాలని సూచిం చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ భాగ్యమ్మ, ఆయా పద్మ పాల్గొన్నారు.

భూములు కోల్పోతే ఆత్మహత్యలే శరణ్యం

మొగుళ్లపల్లి, డిసెంబర్ 6 : సారవంతమైన నల్లరేగడి భూములపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్న తాము భూములు కోల్పోతే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ హైవేకు ఎట్టి పరిస్థితుల్లో భూములు ఇవ్వమని శుక్రవారం ఇస్సిపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మహిళా రైతులు తహసీల్దార్ సునీత ఎదుట ఆందోళన చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. భూములు తీసుకుంటే ఎకరానికి రూ.కోటి చొప్పున చెల్లించాలని, లేదా టోల్ రుసుము కింద 75 శాతం జీవన భృతి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకుంటే భూములు ఇవ్వమని, అవసరమైతే ప్రాణత్యాగాలకైనా వెనుకడుగు వేయమన్నారు. కార్యక్రమంలో రైతులు రాంరెడ్డి, వీరారావు, ముత్తిరెడ్డి, సౌందర్య, అశ్విని, అన్నారెడ్డి, కొమురెల్లి, సుధాకర్‌రెడ్డి, సమ్మయ్య పాల్గొన్నారు.

నేడు, రేపు జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్

భూపాలపల్లి డీఈవో రాజేందర్

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 6: జిల్లాలో డిసెంబర్ 7, 8తేదీల్లో ఎస్సీఆర్టీ ఆదేశానుసారం జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు ఉంటాయని డీఈవో ముద్దమల్ల రాజేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. సైన్స్ ఫెయిర్ లో 300 ఎగ్జిబిట్స్, 57 ఇన్‌స్పెయిర్‌లు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్ రాహుల్‌శర్మ, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, పదో వార్డు కౌన్సిలర్ హాజరుకానున్నారన్నారు. 7న కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, పలిమెల, మల్హార్ మండలాల నుంచి విద్యార్థులు వీక్షించడానికి వస్తారని. అలాగే 8న భూపాలపల్లి, రేగొండ, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, గోరుకొత్తపల్లి మండలాల విద్యార్థులు ప్రదర్శన తిలకించడానికి తీసుకురావాలని హెచ్ ఎంలను ఆదేశించారు. కార్యక్రమం విజయవంతానికి 13 కమిటీలను ఏర్పాటు చేసినట్లు డీఈవో తెలిపారు.

గుడుంబా, బెల్టు షాపులను రద్దు చేయాలి

తీర్మానం చేసిన పెసా గ్రామ సభ

ఏటూరునాగారం, డిసెంబర్ 6 : మండలంలోని చెల్పాక పంచాయతీ పరిధిలో గుడుంబా, బెల్టు షాపులను రద్దు చేయాలని, గిరి వికాస్ పథకం సాగు నీటి బోర్లు వేయాలని కోరుతూ పెసా గ్రామ సభ తీర్మానం చేసింది. గ్రామంలో శుక్రవారం పెసా గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సభలో చర్చించారు. సీసీరోడ్లు, త్రీఫేస్ కరెంటు సౌకర్యం కల్పించాలని, సాగు నీటి బోర్లు వేయాలన్నారు. నిరుపేద గిరిజనుకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు ఇవ్వాలని, గుడుంబా, మద్యం బెల్టు షాపులను పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ తీర్మానం చేసినట్లు పెసా జిల్లా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ తెలిపారు. పెద్ద చెరువు మరమ్మతు చేసి వాగుపై ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి ఆరు చెరువుల్లోకి నీటిని పంపింగ్ చేయాలని కోరారు. ఇక్కడ ఏజెన్సీ చట్టాలను అమలు చేయాలని కోరారు. సభలో మాజీ సర్పంచ్ చింత రమేశ్, వివిధ విభాగాలకు చెందిన అధికారులు సందీప్, తాటి విజయ్ కుమార్, చాట్ల వేణుగోపాల్, వాసం రాం బాబు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయికి పలిమెల క్రీడాకారిణి

పలిమెల, డిసెంబర్ 6 : త్రోబాల్ అథ్లెటిక్స్ క్రీడలకు మండలకేంద్రానికి చెందిన క్రీడాకారిణి కావేరి జ్యోతి అంతర్జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ నెల 5న కంబోడియా దేశంలో జాతీయ పారాలింపిక్స్ సంస్థ నిర్వహించిన పారా త్రోబాల్ పోటీల్లో జ్యోతి భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి బంగారు పథకం కైవసం చేసుకుంది. దివ్యాంగురాలైన జ్యోతి బంగారు పతకం సాధించడంతో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, మండలవాసులు శుభాకాంక్షలు తెలియజేశారు.

దవాఖానను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

ములుగురూరల్, డిసెంబర్ 6 : ములుగు మండలంలోని రాయినిగూడెం పీహెచ్‌సీ పరిధిలోని మల్లంపల్లి, పందికుంట గ్రామాల్లో ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాలను డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు శుక్రవారం తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న చికిత్స తీరును, అందిస్తున్న మందులను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పోషకాహార ప్రాముఖ్యతపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఆరోగ్యవంతులైన పిల్లలుగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా తల్లి ఆరోగ్యం, పోషకాహార ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రసాద్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు ఉన్నారు.

కేజీబీవీలో గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తులు

చిట్యాల/ మల్హార్/ మొగుళ్లపల్లి, డిసెంబర్ 6 : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చిట్యాలలో నర్సింగ్ కోర్స్, మల్హార్ మండలంలో సీఆర్‌టీ హిందీ, ఇంగ్లీషు, సోషల్, పీజీసీఆర్‌టీ నర్సింగ్, మొగుళ్లపల్లి మండలం కొర్కిశాలలో ఇంగ్లిష్ బోధించేందుకు అర్హత ఉన్న గెస్ట్ టీచర్ల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రత్యేకాధికారులు సుమలత, కొండ్ర మహేశ్వరి, కొర్కిశాల ప్రిన్సిపాల్ శైలజ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కాగా, బీఎస్సీ నర్సింగ్, ఇంగ్లిష్, హిందీ, సోషల్ బోధించడానికి డిగ్రీతో పాటు బీఈడీ అర్హత కలిగిన మహిళలు 10వ తేదీలోగా కళాశాలల్లో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. గెస్ట్ ఫ్యాకల్టీ కాల వ్యవధి మూడు నెలలు మాత్రమే ఉంటుందని, నెలకు సీఆర్‌టీ కోర్సులకు రూ.18 వేలు, పీజీసీఆర్‌టీ కోర్సుకు రూ.23 వేల వేతనం అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

ములుగురూరల్, డిసెంబర్ 6 : ములుగు మండలంలోని దేవగిరి పట్నం తెలంగాణ మైనార్టీ బాలికల గురుకులం పాఠశాలలో విద్యార్థినులకు బాలలు, మహిళా హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ పీ రమాదేవి, సిబ్బంది శిరీష, బాలల పరిరక్షణ అధికారి ఎన్ హరికృష్ణ మాట్లాడారు. బాలికలు స్వేచ్ఛగా ఎదగాలని, క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని అన్నారు. బేటీ పడావో-బేటీ బచావో కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, వాటిని నిర్మూలించాలని అన్నారు. అనంతరం 1098,112 టోల్‌ఫ్రీ నంబర్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సామాజిక భద్రతపై అవగాహన

ఏటూరునాగారం, డిసెంబర్ 6 : మండలంలోని గుర్రాల బావి, అల్లంవారి ఘనపూర్ గ్రామాల ప్రజలకు శుక్రవారం సామాజిక భద్రత పథకంపై అవగాహన కల్పించారు. సమావేశంలో హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా కో ఆర్డినేటర్ స్వప్న మాట్లాడుతూ 18నుంచి 70 యేళ్ల వరకు వయస్సు గల ప్రతి ఒక్కరూ బీమాకు అర్హులుగా పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న జీవన జ్యోతి యోజన, సురక్ష బీమా యోజనను ఉపయోగించుకోవాలని కోరారు. సమావేశంలో పంచాయతీ సెక్రటరీ వినోద్, అంగన్‌వాడీ టీచర్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, సంస్థ కో ఆర్డినేటర్ శ్రీరాములు పాల్గొన్నారు.

ఇద్దరికి జ్యుడీషియల్ రిమాండ్

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 6 : హత్యాయత్నం కేసులో ఇద్దరిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సీఐ నరేశ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. కాసీంపల్లి గ్రామంలో బుధవారం రాత్రి పెండ్లి బరాత్‌లో పుట్ట సాగర్‌తో జోరు రాజ్‌కుమార్, జోరు సంతోష్ గొడవపడి కొడుతుండగా తప్పించుకొని పుట్ట రవీందర్ ఇంటి వైపు వెళ్లాడు. అనంతరం రాజ్‌కుమార్, సంతోష్ పథకం ప్రకారం బైక్‌పై రవీందర్ ఇంటి వద్దకు వచ్చి దుర్భాషలాడుతూ సాగర్‌ను ఎక్కడ దాచి పెట్టావని వారి చేతిలోని కత్తితో రవీందర్‌ను పొడిచే ప్రయత్నం చేశారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడన్నారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా నిందితులు కత్తితో చంపే ప్రయత్నం చేసినట్లు తేలడంతో వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు. సమావేశంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

9న ఐటీఐలో అప్రెంటిషిప్ సెంటర్

ఏటూరునాగారం, డిసెంబర్ 6 : ఈనెల 9వ తేదీన స్థానిక ఐటీఐలో అప్రెంటిషిప్ సెంటర్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని వివిధ కంపెనీలు, ట్రేడర్స్ పాల్గొంటారని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. 9న ఏటూరునాగారం ఐటీఐకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

వాజేడు, డిసెంబర్ 6 : మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల ప్రధానాచార్యులు కోగిల విజయకుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో 90రోజుల ప్రణాళికను రూపొందించి విద్యార్థులు ఎలా చదవాలి అనే దానిపై అవగాహన కల్పించారు.

కనుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ

మహదేవపూర్, డిసెంబర్